ప్రజల ప్రభువులు

# ప్రజారాజ్యం

లోక్‌సత్తా 'ఇ' సమాచారపత్రం

సంపుటి : 1

సంచిక : 1

జనవరి 1-15, 2006

# పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే యువతకు

## లోక్‌సత్తా నాయకత్వ శిక్షణ

పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే యువతను లోక్‌సత్తా ఆహ్వానిస్తోంది. ఇప్పటికే రాజకీయాలలో వున్నవారు కొత్త ఆలోచనలు చేయాలి. కొత్తగా రాజకీయం లోకి వచ్చేవారు పాత రాజకీయ సంస్కృతిని అనుకరించకూడదు.అది హీన సంస్కృతిది దానిని వదిలించుకోవాలి. కొత్త రాజకీయ సంస్కృతికి నాంధీ పలకాలి. అందుకు సంసిద్ధం కావాల్సిందిగా యువతకు లోక్‌సత్తా జాతీయ సమన్వయ కర్త డా॥ జయప్రకాష్ నారాయణ్ విజ్ఞప్తి చేశారు. 2006 వ సంవత్సరంలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆసక్తి వున్న యువతకు "ప్రజారాజ్యం" పేరుతో ఒక శిక్షణా కార్యక్రమాన్ని లోక్‌సత్తా రూపొందించింది. రాష్ట్ర వ్యాప్తంగా 15000 వేల మందికి శిక్షణ ఇవ్వాలని తలపెట్టింది. రాజకీయాలు, రాజ్యాంగం, అధికారాలు - బాధ్యతలపై అవగాహన కల్పిస్తుంది. ఇలాంటి శిక్షణ పొందినవారు స్వతంత్రంగా పోటీ చేయవచ్చు లేదా పార్టీల తరపున పోటీ చేయవచ్చును. అయితే ఓట్లు కొనుగోలు చేసేవారు, సారా పంపిణీ చేసేవారు, నేరచరితులు కాకూడదు. శిక్షణ పొందాలని కోరేవారు దరఖాస్తు ఫారాల కోసం లోక్‌సత్తా రాష్ట్ర కార్యాలయానికి గాని, జిల్లా కార్యాలయాలకు గాని ఒక కార్డు రాసి పొందవచ్చునని ఆయన తెలిపారు.

## డా॥ జయప్రకాష్ నారాయణ్ ప్రకటన

### జాతీయస్థాయి ఉద్యమం

✓ రాజకీయాలు నానాటికీ దిగజారుతున్నాయి. దేశానికి మార్గాన్ని చూపాల్సిన పార్లమెంటు సభ్యుల ముడుపుల భాగోతం దీనికి పరాకాష్ట. ఇది కొందరి వ్యక్తుల తప్పు మాత్రమే కాదు. ఇది వ్యవస్థాగతమైన రుగ్మత. మన ఎన్నికల వ్యవస్థ అవినీతి మీద మనుగడ సాగిస్తున్నది. కోట్లు ఖర్చుపెట్టడం తప్పనిసరి చేసింది. ఎన్నికల బరిలో నిలబడాలంటే అక్రమ సంపాదన తప్ప మార్గం లేకుండా చేసింది. అందుకే పాలనలో అవినీతి భాగం అయ్యింది. అది హీన రాజకీయ సంస్కృతిని పెంచి పోషిస్తున్నది. అందుచేత ఎన్నికల వ్యవస్థని ప్రక్షాళన చెయ్యకుండా ఈ హీన రాజకీయ సంస్కృతి నుండి మనం బయట పడలేము.

డబ్బుని, నేరచరితని తప్పనిసరి చేస్తున్న ప్రస్తుత నియోజకవర్గ ప్రాతిపదిక గల ఎన్నికల వ్యవస్థ స్థానంలో దామాషా పద్ధతి ఎన్నికల వ్యవస్థను ప్రవేశ పెట్టాలి. రాజకీయ పార్టీలను సుపరిపాలన సాధనాలుగా మార్చే సంస్కరణలు చేపట్టాలి. రాజకీయాలలో నిజాయితీ పరుల ప్రవేశానికి తగిన భూమికను సిద్ధం చేయాలి. ఇలాంటి కొత్త రాజకీయ సంస్కృతిని కాంక్షించే విధంగా ప్రజల్ని చైతన్య పరచాలని ఇందుకోసం లోక్‌సత్తా జాతీయ ప్రచార ఉద్యమాన్ని 2006 జనవరి 26 నుండి ప్రారంభిస్తున్నట్లు డా॥ జయప్రకాష్ నారాయణ్ ప్రకటించారు. జాతీయ స్థాయిలో సాగే ప్రచార ఉద్యమంలో భాగంగాఆంధ్రప్రదేశ్‌లో మరింత నిర్దిష్టంగా పంచాయతీ ఎన్నికల్లో యువతకు శిక్షణ యిచ్చే కార్యక్రమం ద్వారా ఆచరణలో నూతన రాజకీయ సంస్కృతికి అట్టడుగు స్థాయిలో పునాదిని కల్పించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

(2005 డిసెంబర్ 20వ తేదిన డా॥ జయప్రకాష్ నారాయణ గారు విలేఖరులకు వెల్లడించిన అంశాల సారాంశం)

# మీ గ్రామం కోసం నిలబడండి - కొత్త రాజకీయ సంస్కృతికి నాంది పలకండి

# నవతరానికి లోక్‌సత్తా పిలుపు

**కొత్తగా రాజకీయాలలోకి**
**రావాలనుకుంటున్నారా ?**
**పంచాయితీఎన్నికలలో పోటీ**
**చెయ్యాలనుకుంటున్నారా?**
**స్వతంత్రులు, పార్టీల సభ్యులు ఎవరైనా సరే**
**లోక్‌సత్తా "ప్రజారాజ్యం " శిక్షణ పొందండి**
**స్థానిక నాయకులుగా ఎదగండి**

## శిక్షణ పొందేవారికి కొన్ని షరతులు

**ప్రజారాజ్యం** శిక్షణ గ్రామంలో ఎవరికీ వ్యతిరేకం కాదు. ఏ పార్టీకి వ్యతిరేకం కాదు. ఇది మంచి రాజకీయంకోసం, మంచి పాలన కోసం, మంచి నాయకత్వం కోసం ఇస్తున్న శిక్షణ. ఈ శిక్షణలో పాల్గొనేవారు ఈ క్రింది కనీస అంశాలను పాటించే వారై వుండాలి.

1. ఓటర్లను ఎట్టి పరిస్థితులలో డబ్బుతో కొనకూడదు. సారా పోయించకూడదు. ఇతర ప్రలోభాలు పెట్టకూడదు. నేర చరిత్ర వుండకూడదు.
2. ఎన్నికల కమీషన్ రూపొందించిన నియామాలు పాటించాలి.

   ఎన్నికల ఖర్చుకు పెట్టిన పరిమితిలోనే ప్రచారం చేసుకోవాలి.
3. పంచాయితీ సమావేశాలలో ప్రజలకు ప్రవేశం కల్పించేవారు, సమాచార హక్కుని, సిటిజన్స్ ఛార్టర్లని అమలు జరిపేవారు, అర్హులకే ప్రభుత్వ పధకాలు మంజూరు చేసేవారు అయివుండాలి.
4. అవినీతికి తావు లేకుండా పాలన అందించేవారై వుండాలి.
5. అందరికీ చదువు, వైద్య ఆరోగ్యసేవలు, మంచినీరు, మరుగుదొడ్లు అందించడానికి ఇళ్ళు , ఉపాధి అవకాశాలు, నైపుణ్యాలు పెంపొందించడానికి కృషిచేసే వారై వుండాలి. ఇవి కాక గ్రామాభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాల్లో ఆసక్తి గలవారై వుండాలి.మీ గ్రామం కోసం ఈ మాత్రం చెయ్యగలవారెవరైనా రండి, ప్రజారాజ్యం శిక్షణ పొందండి.

## ఈ శిక్షణ అందరి కోసం

పంచాయితీలలో రిజర్వేషన్ల వల్ల గ్రామంలోని అన్ని తరగతుల వారు రాజకీయాలలో పాల్గొనే అవకాశం వచ్చింది. మహిళలు, దళితులు, బలహీన వర్గాల వారికి 70 శాతం వరకు రిజర్వేషన్లు ఉన్నాయి. అందరిని కలుపుకుపోగల నాయకత్వం, గ్రామానికి మేలు చేయగల నాయకత్వం ఈ తరగతుల నుండి పెంపొందించాలి. అందుకే ఈ శిక్షణ. అన్ని తరగతుల ప్రజలు ఈ శిక్షణను పూర్తిగా వినియోగించుకోండి.

## డా॥ జయప్రకాశ్ నారాయణ్
### జిల్లాల పర్యటన కార్యక్రమం

| | |
|---|---|
| కరీంనగర్ జిల్లా | 21-1-2006 |
| వరంగల్లు జిల్లా | 22-1-2006 |
| పశ్చిమ గోదావరి | 23-1-2006 |
| తూర్పుగోదావరి | 24-1-2006 |
| మెదక్‌జిల్లా | 27-1-2006 |
| నిజామాబాద్ జిల్లా | 28-1-2006 |
| నల్గొండ జిల్లా | 05-2-2006 |
| గుంటూరు జిల్లా | 06-2-2006 |

## యువతకు పిలుపు

***యువతరం శిరమెత్తితే - నవతరం గళమెత్తితే***
***గ్రామమే మారిపోదా - చీకటే తొలగిపోదా!***

గ్రామం కోసం యువతీ యువకులు ముందుకు రావాలి. అభివృద్ధి కోసం నడుం బిగించాలి- కదం తొక్కాలి. సుపరిపాలనా యజ్ఞం లో పాలుపంచుకోవాలి.
మీ గ్రామంతో ప్రారంభించండి-దేశానికి మార్గం చూపించండి
***మంచి పాలన కోసం, ప్రజల మేలు కోసం, మంచి రాజకీయం కోసం***
మీ గ్రామానికి మీరే నాయకత్వాన్ని అందించాలి. నాయకత్వ బృందాన్ని రూపొందించుకోవాలి.

☞ తరువాయి ప్రక్క పేజీలో

# యువతే కదలాలి

యువతే కదలాలి - నవచేతన తేవాలి
స్థానిక నేతలు - మీరే కావాలి
మీ ఊళ్ళో, ఆ ఊళ్ళో, ప్రతి ఊళ్ళో
రాజకీయమును మీరే మార్చాలి !!యువతే!!

ఓటుకు డబ్బును పంచనివారై
గెలుపుకు సారా పొయ్యని వారై
ఎన్నిక తీరును మార్చే వారై
నీతికి పట్టం మీరే కట్టాలి !!యువతే!!

కొత్తదారిలో పరుగులు తీస్తూ
జాతికి మార్గం చూపించాలి
పాలన తీరును మార్చేవారై
గ్రామం రూపును మీరే దిద్దాలి !! యువతే!!

ప్రజల కోసమే పాలన అంటూ
ప్రజా సేవకులే పాలకులంటూ
ప్రజలు ప్రభువులని ప్రకటించాలి
ప్రజారాజ్యమును సాధించాలి !!యువతే!!

పదవుల చాటున డబ్బులు దండుట
రాజకీయమది కానే కాదని
ప్రజా సేవయే పరమార్థంగా
రాజకీయమును మీరే నడపాలి !!యువతే!!

## పెద్దలకు విన్నపం

ప్రక్క పేజీ తరువాయి

ఇది మంచి కోసం చేస్తున్న ప్రయత్నం. ఈ ప్రయత్నాన్ని గ్రామ పెద్దలంతా ఆశీర్వదించండి. మీ గ్రామంలో మంచి వ్యక్తులను ప్రోత్సహించండి. శిక్షణకు పంపించండి.ఒకటి ,రెండు మండలాలకు కలిపి మీ గ్రామంలో ఈ శిక్షణకు మీరే ఏర్పాట్లు చేయించండి. ఈ శిక్షణకు ధన, వస్తు రూపాలలో తోడ్పాటునివ్వండి. అలాంటి తోడ్పాటునివ్వాలని భావించేవారు మాకు ఒక కార్డు రాయండి.

## శిక్షణకు గురువులు

**ప్రజారాజ్యం** శిక్షణకు గురువులు కావాలి. ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, రిటైర్ అయిన వారు, శిక్షణ కార్యక్రమాలలో అనుభవం వున్నవారు శిక్షణకు గురువులుగా వ్యవహరించాలి. అలా సమయం ఇవ్వగలవారు మాకు ఒక కార్డు రాయండి. మీ సేవలు వినియోగించుకుంటాం.

## శిక్షణ పొందాలంటే ఏం చెయ్యాలి ?

**"ప్రజారాజ్యం"** శిక్షణ పొందాలనుకునేవారు తమ పూర్తి చిరునామా, మండలం, జిల్లా పేర్లు రాసి మాకు ఒక పోస్టుకార్డు రాయండి. మేము దరఖాస్తు ఫారం పంపుతాం. 2006 ఫిబ్రవరిలో శిక్షణ ప్రారంభం అవుతుంది.దరఖాస్తు ఫారాలు ఎవరు ముందు పూర్తి చేసి పంపిస్తారో వారికి ప్రాధాన్యత ప్రకారం శిక్షణలో పాల్గొనే అవకాశం వుంటుంది.

**రండి - ప్రజారాజ్యం శిక్షణ పొందండి - గ్రామానికి మంచి నేతలుగా ఎదగండి**

**"ప్రజారాజ్యం" శిక్షణ,** లోక్‌సత్తా కార్యాలయం,
**407 - నిర్మల్ టవర్స్, ద్వారకాపురి కాలనీ,**
**పంజాగుట్ట, హైదరాబాద్ - 500 082**

## సూక్తులు

1. ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకోండి. అద్భుతాలను సాధించడానికి అదే మూలం. - స్వామి వివేకానంద

2. జీవితంలో విజయాలు సాధించాలనుకుంటే మెట్ల వైపు చూస్తూ కాలం గడిపెయ్యకూడదు. ఆ మెట్లు ఎక్కుతూ పోవాలి. -గాంధీ

3. భయంతో ఏ పనీ మొదలు పెట్టకు, నిర్భయమే విజయానికి నిర్వచనం. -నెహ్రూ

4. సమాజం ఒక నౌకవంటిది. ప్రతి ఒక్కరూ చుక్కాని పట్టేందుకు సిద్ధంగా వుండాలి -ఇబ్సెన్

5. జ్ఞాపకాలతోనే జీవించే వ్యక్తి ఎవరైన వృద్ధుడే, భవిష్యత్ ప్రణాళికలతో జీవించే వ్యక్తి ఎవరైన యువకుడే. -అంబేద్కర్

6. ప్రతి ఒక్కరూ ఇతరుల్ని మార్చాలనే ఆలోచిస్తారు గాని తమను తాము మార్చుకోవాలని ఆలోచించరు. -టాల్‌స్టాయ్

7. ఒక లక్ష్యం కోసం చేసే ప్రయత్నం మొదలు పెడితే ఆగకూడదు, సాగించే శక్తి లేకుంటే మొదలు పెట్టకూడదు. - విలియం రిచర్డ్

# రాష్ట్ర సమాచార కమిషనర్‌లు పని విభజన

సమాచార కమిషనర్‌లకు ప్రభుత్వ విభాగాలకు కేటాయిస్తూ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ సి.డి. అర్ష డిశంబర్ 24వ తేది శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం సాధారణ పరిపాలన శాఖ హోం రెవిన్యూ, మౌలికవనతుల-పెట్టుబడులు, ఆరోగ్యం-వైద్యం, కుటుంబ సంక్షేమ శాఖలు చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్‌కు న్యాయశాఖ. పశుసంవర్ధక, మత్స్యశాఖ, ఉద్యానవనం, రెయిన్‌షాడో డెవలప్‌మెంట్‌శాఖ, పర్యాటకం, క్రీడలు, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ, విద్య, గృహ నిర్మాణశాఖలను ఇన్ఫర్మేషన్ కమిషనర్ ఎ.సుబ్బారావుకు ఇన్ఫర్మేషన్ కమిషనర్ ఆర్.దిలీప్‌రెడ్డికి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, సమాచార సాంకేతిక శాఖ, సాంఘిక సంక్షేమశాఖ, ఆహార, పౌర సరఫరాలు, రాజీవ్ పల్లెబాట కార్యక్రమం, మైనారిటీ సంక్షేమశాఖలు కేటాయించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ, రవాణా, రోడ్లు, భవన నిర్మాణ శాఖ నీటిపారుదల శాఖ, రాజీవ్ నగరబాట కార్యక్రమం, కార్మిక, శాఖలను ఇన్ఫర్మేషన్ కమిషనర్ కె. సుధాకర్ రావుకు కేటాయించారు.

**తెలుసుకోదగ్గ సమాచారం**

# స్థానిక కోర్టుల బిల్లు

సత్వర న్యాయన్ని అందించే క్రమంలో స్థానిక కోర్టుల బిల్లును కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. ఈ స్థానిక కోర్టులు గ్రామీణ ప్రాంతానికే పరిమితం చేశారు. అలాగే ఈ కోర్టులకు ఒక న్యాయాధికారితో పాటు న్యాయ వ్యవస్థతో సంబంధం లేని ఇద్దరు పెద్ద మనుషులు వుండే విధంగా ప్రతిపాదించారు.

ఈ గ్రామ న్యాయాలయాలు 50 వేల మంది జనాభాకు కనీసం ఒకటి వుండాలని లోక్‌సత్తా ప్రతిపాదించింది. అలాగే ఈ కోర్టులకు న్యాయాధికారితోనే సరిపెట్టాలని, ఇద్దరు పెద్దల ఏర్పాటు వివాదాస్పదం అయ్యే వీలున్నందున దానిని విరమించుకోవాలని లోక్‌సత్తా విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం పెండింగ్‌లో వుండి ఈ స్థానిక న్యాయాలయాల పరిధిలోకి వచ్చే కేసులను వీటికి కేటాయించాలని లోక్‌సత్తా సూచించింది.

## గ్రామ పంచాయతీ తీర్మానాలను కార్యదర్శి అమలు చేయాల్సిందే

# రాష్ట్ర హైకోర్టు తీర్పు

గ్రామ పంచాయతీ నిర్ణయాలను, తీర్మానాలను పంచాయతీ కార్యదర్శి అమలు చేసి తీరాల్సిందేనని రాష్ట్ర హైకోర్టు స్పష్టం చేసింది. పంచాయతీ కార్యదర్శిపై చర్య తీసుకునే అధికారం గ్రామ పంచాయతీకి లేకున్నా గ్రామ పంచాయతీ కంటే తానే ఎక్కువని పంచాయతీ కార్యదర్శి భావించజాలరని హైకోర్టు తన తీర్పులో పేర్కొంది. తమ గ్రామ పంచాయతీ చేసిన తీర్మానాన్ని అమలు చేయడానికి పంచాయతీ కార్యదర్శి నిరాకరించడాన్ని సవాలు చేస్తూ నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ సర్పంచ్ కె. సంజయ్ హైకోర్టులో రిట్ దాఖలు చేశారు. బజార్‌లో ప్రస్తుతం ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ స్థానంలో 37 షాపులలో కొత్త షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించాలన్న గ్రామ పంచాయతీ తీర్మానాన్ని అమలు చేయడానికి పంచాయతీ కార్యదర్శి నిరాకరించడంతో సర్పంచ్ కోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ వి.వి.ఎస్.రావు తీర్పునిస్తూ.. గ్రామ పంచాయతీ నిర్ణయాలను తీర్మానాలను పంచాయతీ కార్యదర్శి అమలు చేసి తీరాల్సిందేనని స్పష్టం చేశారు.

## అంకెలలో ఆంధ్రప్రదేశ్

| | | |
|---|---|---|
| రాష్ట్రం విస్తీర్ణం (చ. కి) | : | 2,75,045 |
| జనసాంద్రత (చ. కి) | : | 277 |
| కుటుంబాల సంఖ్య | : | 1,70,04,305 |
| జిల్లాల సంఖ్య | : | 23 |
| మొత్తం జనాభా | : | 7,62,10,007 |
| పురుషులు | : | 3,85,27,413 |
| స్త్రీలు | : | 3,76,82,594 |
| షెడ్యూలు తెగల శాతం | : | 6.59 |
| షెడ్యూలు కులాల శాతం | : | 16.19 |
| అక్షరాస్యత శాతం | : | 60.47 |
| పురుషులలో అక్షరాస్యత | : | 70.37 |
| స్త్రీలలో అక్షరాస్యత శాతం | : | 50.43 |

# లోక్‌సత్తా పిలుపు
# నవతరం స్పందన

రాజకీయాల్లోకొస్తా. మౌలిక సదుపాయాలు కల్పిస్తా. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా సమస్యలన్నిటికీ బాధ్యత వహిస్తా అవినీతికి అతీతంగా ఉంటాను. యువత రాజకీయాల్లోకి రావాలి. లోక్‌సత్తా శిక్షణకు హాజరవుతాను.

**-చిన్నబ్బ బానయ్య,** డిగ్రీ విద్యార్థి, బలిజపల్లి

రాజకీయాలతోనే ప్రజలకేమయినా చేయగలం. రావడానికి సిద్ధమే. యువత వస్తేనే ప్రస్తుత సమస్యలకు పరిష్కారం. వారయితేనే ప్రజలకు దగ్గరగా ఉంటారు. స్వార్థం తక్కువ కనుక ప్రజలకు మంచే చేస్తారు. లోక్‌సత్తా చేపడుతున్న చర్యలు హర్షనీయం. చదువు పూర్తయ్యాక రాజకీయాల్లోకి రావడానికి సిద్ధం.

**-దొరస్వామి సురేష్,** బి.ఎ. కోనాపల్లి

వంశపారంపర్య, కుళ్ళు రాజకీయాలకు స్వస్తి పలికేందుకు 'లోక్‌సత్తా' యువతకు రాజకీయాల్లోకి ఆహ్వానించడం గర్వించదగ్గ విషయం. అక్షరం ముక్కరాని సర్పంచులు ఎందరో ఉన్నారు. యువతను ప్రోత్సహిస్తే దేశానికి ఉజ్వల భవిష్యత్తు ఖాయం.

**-గొల్లమూరి అన్నపూర్ణ,** వెంకటంపేట గ్రామం

కాకలు తీరిన రాజకీయ పార్టీలు, జిత్తులు నేర్చిన రాజకీయ నాయకుల ముందు కొత్తగా పోటీలో నిలిచే యువతకు వారిని గెలాయించడం కష్టమే. అయితే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే ప్రయత్నం మాత్రం ఆహ్వానించదగిందే. ఇలాగైనా సరే ఏదో ఒక మార్పు ప్రారంభమయితే కొద్దిమంది ప్రజల్లోనైనా చైతన్యం వస్తుందేమో చూద్దాం.

**-జయప్రకాష్,** తొట్టంబేడు

రాజకీయాలా.. అదసలే బురద నేను దిగను. లంచాలు, బంధుప్రీతి నాకవన్నీ పడవు. అవకాశమొచ్చినా వద్దు. 35 ఏళ్ల తర్వాతే రాజకీయాల్లో కొస్తే బాగుంటుంది. డబ్బు, పలుకుబడి అనుభవం ఇవన్నీ కావాలి. లోక్‌సత్తా పిలుపునకు స్పందించలేను.

**-మురుగన్ రాజీవ్‌గాంధీ,** బీ.కాం. యాదమరి

ప్రస్తుతం సమాజంలో మేధావులు రాజకీయాలకు దూరమవుతున్నారు. లాభాపేక్షతోనే రాజకీయాలలోకి వస్తున్నటువంటి తరుణంలో సమర్థవంతమైన విలువలతో కూడిన నాయకత్వాన్ని స్థానిక సంస్థల్లో నెలకొల్పడానికి 'లోక్‌సత్తా' చేస్తున్న ప్రయత్నం అభినందనీయం. ఇది యువత రాజకీయ భవిష్యత్తుకు శుభసూచికం.

**-ఎస్.గౌస్‌బాషు, చంద్రగిరి,** గ్రామ పంచాయతీ

---

## వివిధ రాష్ట్రాలలో గ్రామ పంచాయితీల జనాభా

| వరుస సంఖ్య | రాష్ట్రం పేరు | గ్రామీణ జనాభా | గ్రామ పంచాయతీలు వున్నవి | గ్రామాల సంఖ్య | గ్రామ పంచాయితీలలో ఉన్న సగటు జనాభా |
|---|---|---|---|---|---|
| 1 | రాజస్థాన్ | 43,267,678 | 9188 | 41,353 | 4,709 |
| 2 | బీహార్ | 74,199,596 | 12181 | 45,113 | 6,091 |
| 3 | అస్సాం | 23,248,994 | 2489 | 26,247 | 9,341 |
| 4 | పశ్చిమ బెంగాల్ | 57,734,690 | 3360 | 40,793 | 17,183 |
| 5 | ఒరిస్సా | 31,210,602 | 5254 | 51,349 | 5,940 |
| 6 | ఆంధ్రప్రదేశ్ | 55,223,944 | 21944 | 28,123 | 2,517 |
| 7 | కర్నాటక | 38,814,100 | 5659 | 29,483 | 6,859 |
| 8 | కేరళ | 23,571,484 | 991 | 1,364 | 23,786 |

## ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీలలో సగటు జనాభా

| వరుస సంఖ్య | జనాభా | గ్రామ పంచాయతీల సంఖ్య | పంచాయతీల శాతం | మొత్తం శాతం |
|---|---|---|---|---|
| 1 | 1000 లోపు జనాభా గలవి | 3,064 | 14 | 14 |
| 2 | 1,001 - 3,000 వరకు జనాభా గలవి | 11,801 | 54 | 68 |
| 3 | 3,001 - 5,000 ,, | 3,737 | 17 | 85 |
| 4 | 5,001 - 10,000 ,, | 2,258 | 10 | 95 |
| 5 | 10,001 ,, | 1,050 | 5 | 100 |

- 2/3 పంచాయతీలు 3000 కంటే తక్కువ జనాభా కలిగినవి.

## ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీల సగటు ఆదాయం

| వరుస సంఖ్య | ఆదాయం రూపాయలలో | గ్రామ పంచాయతీల సంఖ్య | పంచాయతీల శాతం | మొత్తం శాతం |
|---|---|---|---|---|
| 1 | **రూ॥ 10,000 లోపు ఆదాయం గలవి** | 4,255 | 19 | 19 |
| 2 | **రూ॥** 10,001 - **రూ॥**20,000 ,, | 4,190 | 19 | 38 |
| 3 | **రూ॥** 20,001 - **రూ॥**50,000 ,, | 6,332 | 30 | 68 |
| 4 | **రూ॥** 50,001 -**రూ॥**1,00,000 ,, | 2,595 | 12 | 80 |
| 5 | **రూ॥** 1,00,001 -**రూ॥** 5,00,000 | 3,170 | 14 | 94 |
| 6 | **రూ॥** 5,00,001 మించి ఆదాయం గలవి | 1,368 | 6 | 100 |

- 2/3 వంతు పంచాయతీల సాంవత్సరిక ఆదాయం 50,000 కన్నా తక్కువ

ప్రజలే ప్రభువులు

# లోక్‌సత్తా

## ప్రజారాజ్యం స్థానిక నాయకత్వ శిక్షణా కార్యక్రమం

## దరఖాస్తు ఫారం

**దరఖాస్తు పూర్తి చేయుటకు సూచనలు**

1. వివరాలు స్పష్టంగా రాయండి.
2. బ్రాకెట్లు ఇచ్చిన చోట మీకు సంబంధించిన బ్రాకెట్టులో ✓గుర్తు పెట్టండి

I **వ్యక్తిగత వివరాలు** :-

1) పూర్తి పేరు :
2) వయస్సు : స్త్రీ / పు :
3) చదువు :
4) ప్రస్తుతం చేస్తున్న వృత్తి :
5) సంవత్సర ఆదాయం సుమారుగా :
6) చిరునామా :

7) ఫోను, సెల్‌నెంబరు :
8) గ్రామ పంచాయతీ :

II **సామాజిక తరగతి :** 1) యస్.టి. ( ) యస్.సి ( ). బి.సి ( ) ఇతరులు ( )
2) కులం :-

(ఎన్నికలలో రిజర్వేషన్లు వున్నందున ఈ వివరాలు అవసరం అవుతున్నాయి)

III **వివిధ సంస్థలు - సంఘాలలో సభ్యత్వం / హోదాలు.**

1. **ప్రభుత్వ పరంగా ఏర్పాటైన సంస్థలు**: ---------------------------
(యువశక్తి, డ్వాక్రా, పాఠశాల విద్యా కమిటీ, సాగునీటి సంఘం, రైతుమిత్ర క్లబ్బు, వనసంరక్షణ సమితి వెలుగు సంఘాలు - కో ఆపరేటివ్ సొసైటీలు వగైరా)
ఏ సంఘంలో సభ్యులు? ---------------------------
ఆ సంఘంలో మీకున్న పదవి / హోదా : --------------------------------
2. **స్వచ్ఛందంగా ఏర్పాటైన సామాజిక సంస్థలు**
(యువజన సంఘాలు - మహిళా సంఘాలు-రైతు సంఘాలు-కూలి సంఘాలు, ఉద్యోగ కార్మిక సంఘాలు-క్లబ్బులు-సాంస్కృతిక, కళా, నాటక మండళ్ళు)
ఏ సంఘంలో మీరు సభ్యులు : --------------------------------
ఆ సంఘం లో మీ పదవి / హోదా :- --------------------------
3. **కుల సంఘాలు :**
మీకు సభ్యత్వం వున్న కుల సంఘం : ---------------------------
అందులో మీ పదవి / హోదా : ---------------------------------
4. వ్యక్తిగతంగా మీరు చురుకుగా పాల్గొన్న లేదా నిర్వహించిన కార్యక్రమాలు (2004,2005 సంవత్సరాలలో)
(లోక్‌సత్తా కార్యకలాపాలు అక్షరాస్యత, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య వైద్య శిబిరాలు, రక్తదానం - నాటికలు, నాటకాలు, ఆటల పోటీలు వగైరా) ---------------------------------------------
5. **మీ వ్యక్తిగత అభిరుచులు, మీకున్న నైపుణ్యాలు:** --------------------------------

6. మీ కుటుంబంలో ఎవరైనా రాజకీయ పార్టీలలో ఉన్నారా? ఉన్నారు ( ) లేరు ( )

7. ఉంటే ఏ పార్టీలో వున్నారు, ఏ పదవిలో వున్నారు? --------------------------------

8. మీ కుటుంబంలో/ మీ సమీప బంధువులు ఎవరైనా ఏవైనా పదవులు నిర్వహించారా / నిర్వహిస్తున్నారా?

--------------------------------------------------------------------------------

9. మీకు నేర చరిత్ర వుంటే ఆ వివరాలు.

--------------------------------------------------------------------------------

--------------------------------------------------------------------------------

**IV రాజకీయ పార్టీలలో ప్రవేశం :**

(రాజకీయ పార్టీలలో సభ్యులు కానివారు ఈ భాగాన్ని పూరించనక్కరలేదు)

1. ఏ పార్టీలో మీకు సభ్యత్వం వుంది. --------------------------------------
2. ఆ పార్టీలో మీకున్న పదవి / హోదా : ------------------------------------
3. పార్టీ తరపున గతంలో ఎప్పుడు, ఏ పదవికి పోటీ చేశారు ? --------------------------

**V పంచాయితీ ఎన్నికలలో ఏం చేస్తారు?**

1. రాబోయే పంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తారా ? ----------------------------
2. ఏ పదవికి పోటీ చేస్తారు ? -------------------------------
3. పంచాయతీ ఎన్నికలలో పార్టీ గుర్తులు వుండవు కాబట్టి ...
   (ఎ) స్వతంత్రంగా పోటీ చేస్తారా ? -----------------------------
   (బి) పార్టీ తోడ్పాటు వుంటేనే పోటీ చేస్తారా? -------------------------------
4. రిజర్వేషన్లలో మీకు అవకాశం రాకపోతే
   (ఎ) మీ మిత్ర బృందం లో ఎవరికైనా తోడ్పాటునిస్తారా ? -----------------------
   (బి) ఎన్నికలకు దూరంగా వుంటారా? ---------------------------

**VI ఎన్నికల్లో గెలుపు కోసం ఏం చేస్తారు ?**

ఓటర్లకు డబ్బు, సారా పంచకుండా మంచి పద్ధతులతో మాత్రమే ఎన్నికల్లో పోటీ చేస్తాను.

కచ్చితంగా చేస్తాను ( ) చెప్పలేను ( )

**VII ఎన్నికలలో గెలిస్తే ఏం చేస్తారు?**

ప్రజల సొమ్ము ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చయ్యేలా చేస్తాను.
ప్రభుత్వ పథకాలు అర్హులకే అందేలా చేస్తాను
పంచాయితీలకు సంబంధించిన సమాచారం ప్రజలకు అందచేస్తాను. అవినీతి లేకుండా చేస్తాను
ప్రజలకు అందించే అన్ని సేవలకు సిటిజన్ ఛార్టర్లు అమలు చేసి లంచాలు లేకుండా చేస్తాను.

కచ్చితంగా **చేస్తాను** ( ) **చెయ్యలేను** ( )

**VIII మీరు గెలిస్తే గ్రామాన్ని అభివృద్ధి చెయ్యడానికి వేటికి ప్రాధాన్యత ఇస్తారు?**

1.
2.
3.

**XI లోక్‌సత్తా నిర్వహించే రెండు రోజుల ప్రజారాజ్యం నాయకత్వ శిక్షణకు (భోజనం, సమాచార పత్రాలు, శిక్షణ నిమిత్తం) మీరు ఎంత చెల్లించగలరు .**

(1) రూ. 25/- లు, ( ) (2) రూ. 50/-లు, ( ) (3) రూ. 100/- లు ( )

**సంతకం**

---

దరఖాస్తు పంపవల్సిన చిరునామా

**"ప్రజారాజ్యం" శిక్షణ,** లోక్‌సత్తా కార్యాలయం, 407 - నిర్మల్ టవర్స్,

ద్వారకాపురి కాలనీ,పంజాగుట్ట, హైదరాబాద్ - 500 082